బార్ అసోసియేషన్ కార్యవర్గం

ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

బోథ్, మార్చి 28 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా వామన్‌రావ్ దేశ్ పాండే, పంద్రం శంకర్, ఉపాధ్యక్షుడిగా దమ్మాపాల్, సంయుక్త కార్యదర్శిగా కుమ్మరి విజయ్ కుమార్, కోశాధికారిగా హరీశ్, స్పోర్ట్స్ కార్యదర్శిగా వివేకసింగ్, మహిళ ప్రతినిధిగా గంగాసాగర్ ఎన్నికయ్యారు.

శనగ కొనుగోలు నిలిపివేత

బోథ్, మార్చి 28 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మార్కెట్ యార్డులో సహకార సంఘం ఆధ్వర్యంలో చేపడుతున్న శనగల కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సీఈవో గోలి స్వామి తెలిపారు. ఈనెల 29 నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా కొనుగోలు ఉండవని పేర్కొన్నారు. ఏప్రిల్ 2 నుంచి యథావిధిగా కొనుగోలు ఉంటాయని తెలిపారు. రైతులు సహకరించాలని కోరారు.

ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

బోథ్, మార్చి 28 : భూగర్భజలాల పెంపు కోసం ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఎంపీడీవో రమేశ్ సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని రఘునాథ్‌పూర్, కండిపల్లి, అందూర్, నారాయణ్‌పూర్ గ్రామాల్లో అవగాహన కల్పించారు. గ్రామస్తులను తాగునీటి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ బోరుబావులు, చేతి పంపుల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద వీటిని నిర్మించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏపీవో జగ్దేరావ్, టీఏ నరేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని పెంచాలి

ఇచ్చోడ(సిరికొండ), మార్చి 28: విద్యార్థుల చదువు సామర్థ్యాన్ని ఉపాధ్యాయులు పెంచాలని సిరికొండ ఎంఈవో సునీల్ సూచించారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సిరికొండలోని ముడుగు పాఠశాల, రాంపూర్‌గూడ, రాంపూర్(బీ) పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు చదవడం రాయడం రావాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ఆయన వెంట హెచ్‌ఎంలు చౌహాన్ నరేశ్, సుమన్, ఉపాధ్యాయులు ఉన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ఎదులాపురం, మార్చి 28 : ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం ముందుకు సాగాలని సామాజిక కార్యకర్త ముడుపు మౌనిశ్‌రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శుక్రవారం ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీలో 200 పేద ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, సాబీర్ హుస్సేన్, తోఫిక్, వర్షకాంబ్లే, నరేశ్, అనిల్, తిరుపతి పాల్గొన్నారు.

మల్లాపూర్‌ను మండలంలో విలీనం చేయడం సంతోషం

ఇంద్రవెల్లి, మార్చి 28: రాష్ట్ర విభజన సందర్భంగా సిరికొండ మండలంలో కలిపిన మల్లాపూర్ గ్రామాన్ని తిరిగి ఇంద్రవెల్లి మండలంలో విలీనం చేయడం చాలా సంతోషంగా ఉందని ఏఎంసీ చైర్మన్ ముకాడే ఉత్తమ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు యాకుబ్ బేగ్, నాగోరావ్, నాగ్‌నాథ్, దూద్‌రాం, ఫడ్ వరుణ్, కేశవ్‌రావ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
VEHICLE FOR SALE
★Vehicle for Auction: On where conditions Maruthi ALTO K10-VXI (O) Veh No: TS03ES6987, Contact: INDUSIND Bank Ltd. MNCL. Cell: 87901 48866.
NTK-335539

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్‌ల పాత్ర కీలకం

- ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్
- రిసెప్షనిస్టులు, పోలీసు అధికారులతో సమావేశం

మాట్లాడుతున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

ఎదులాపురం, మార్చి 28 : పోలీస్ స్టేషన్లలో రిసెప్షన్ సెంటర్ల పాత్ర కీలకంగా వ్యవహరిస్తుందని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న రిసెప్షనిస్టులతో సమావేశం ఏర్పాటు చేసి, సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. సిబ్బంది బాధితుల ఫిర్యాదులు స్వీకరించిన వెంటనే పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జి వద్ద విలేజ్ పోలీస్ ఆఫీసర్‌కు అప్పగించి సరైన దర్యాప్తును కొనసాగించి, అదేవిధంగా సంఘటనా స్థలంలో ఉన్న సాక్షుల వాంగ్మూలాలన్ని నమోదు చేసి వారి సంతకాలతో కూడిన రిపోర్టును రిసెప్షనిస్టు అందజేయాలన్నారు. ఒకవేళ రాజీ పొందితే రాజీపత్రంపై ఇరు వర్గాల వారి సంతకాలు సాక్షుల సంతకాలతో కూడిన పత్రాలు నమోదు చేసుకొని ఉండాలని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామంలో ఒక విలేజ్ పోలీస్ ఆఫీసర్ ఉండే విధంగా చూసుకుంటూ వారికి రిసెప్షన్ ఎంక్వైరీ ఫిర్యాదులను అందించి దర్యాప్తు నివేదికలు సరైన సమయంలో అందించే విధంగా సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. నెలలో ప్రతి వారం సీఐ స్థాయి అధికారులు తమ పోలీస్ స్టేషన్లనందు జరిగే రిసెప్షన్ వర్టికల్‌పై ప్రత్యేక చొరవ తీసుకొని సమీక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, డీసీఆర్బీ సీఐ పాండేరావు, రిసెప్షనిస్టులు సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యాధికారుల సేవలు మరువలేనివి

సూపరింటెండెంట్‌ను సన్మానిస్తున్న నిర్మల్ ఎస్పీ జానకీషర్మిల, ఏఎస్పీలు

నిర్మల్ అర్బన్, మార్చి 28: నిర్మల్ జిల్లా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించేందుకు పోలీసులకు ఆరోగ్య పరీక్షలు చేయడంలో వైద్యాదికారుల సేవలు మరువలేనివని ఎస్పీ జానకీషర్మిల అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని 703 మంది పోలీసులకు వైద్య పరీక్షలు చేయడంలో కృషి చేసిన వైద్యాధికారులను నిర్మల్ పోలీస్ ఆరోగ్య భరోసా కార్యక్రమంలో బాగంగా వారిని ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు మెరుగైన శాంతిభద్రతలు అందించాలన్న లక్ష్యంతో నిర్మల్ పోలీస్ మీ పోలీస్ కార్యక్రమంలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ జిల్లా ప్రజలందరికి దగ్గరవ్వడం జరిగిందని అన్నారు. ప్రజలందరూ సామాజిక బాధ్యతతో పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్పీలు రాజేశ్ మీనా, అవినాశ్, సీఐలు, ఎస్ఐలు, జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ సునీల్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నేటి బాలలే రేపటి పౌరులు

మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

బజార్‌హత్నూర్, మార్చి 28: నేటి బాలలే రేపటి పౌరులని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ఆయన హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మెరుగైన విద్యను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంతకుముందు చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డీఈవో ప్రణీత, పాఠశాల హెచ్‌ఎం సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ రాజారాం, గ్రామస్తులు, నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోదరాభావంతో మెలగాలి

బోథ్, మార్చి 28 : కుల మతాలకు అతీతంగా సోదరాభావంతో మెలగాలని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. శుక్రవారం సాయంత్రం బోథ్‌లోని జామ మసీద్‌లో నిర్వహించిన ఇఫ్తార్‌లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ముస్లింలతో కలిసి ఇఫ్తార్ చేశారు. ముస్లిం పెద్దలకు, యువకులకు పండ్లు తినిపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో కఠోర ఉపవాస దీక్షలు చేపడుతారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

దాడి, కిడ్నాప్ ఘటనలో ఆరుగురు అరెస్టు

ఎదులాపురం, మార్చి 28 : ముకుమ్మడి దాడి, కిడ్నాప్ కేసులో 9 మందిపై కేసు నమోదు చేసి ఆరుగురి అరెస్టుని చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ జీవన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ఫణిధర్, ఎస్ఐ ముజాహిద్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్‌లోని వినాయక్‌చౌక్ వద్ద 8 జనవరి 2025న సయ్యద్ జహీర్‌ను అదే కాలనీకి చెందిన ఏ-1 షేక్ ఇజాజ్ ఆటోలో కిడ్నాప్ చేసి, ఏ-2 షేక్.సలీం ఇంటిలో బంధించారు. బాధితుడిని 9 మంది కలిసి కొట్టారు. సంఘటన వీడియోలో చిత్రీకరించి సోషల్ మీడియాలో పోస్ట్‌చేసి బాధితుడిని అవమాన పరిచారు. ఈ నెల 26వ తేదీన బాధితుడు సయ్యద్ జహీర్ ఆలస్యంగా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ కేసులో ప్రధాన నిందితుడు ఏ-2 షేక్ సలీం అలియాస్ కైంచి సలీంపై ఇది వరకే మర్డర్ కేసు, ఆమ్స్ కేసు నందు నిందితుడిగా ఉన్నాడు. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇతడిని అతి త్వరలో పట్టుకుంటామని తెలిపారు. బండారిగూడకు చెందిన షేక్ ఇజాస్, షేక్ సలీం అలియాస్ కైంచి సలీం(పరారీ), షేక్.ముజీబ్ అలియాస్ ముజ్జు, మసుద్‌నగర్‌కు చెందిన షేక్.సోహెల్ అలియాస్ పాడు, రాహేల్(పరారీ), ఖానాపూర్‌కు చెందిన హసీబుల్లా అలియాస్ లతీఫ్, సయ్యద్ జుబేర్, మహాలక్ష్మివాడకు చెందిన అమర్ చౌస్, సలీం(పరారీ)లో ఉన్నారు. పరారీలో ఉన్న వారికి కోసం ప్రత్యేక టీమ్ ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాధితుడు సయ్యద్ జహీర్‌ను 2022 సంవత్సరంలో షేక్.ఇజాన్ కుటుంబ సభ్యులను గతంలో అవమాన పరిచి,అసభ్యకంగా ప్రవర్తిచడంలో కేసు నమోదైందన్నారు. అదే మనుసులో పెట్టుకొని సయ్యద్ జహీర్‌పై దాడి చేసి కిడ్నాప్ చేసినట్లు డీఎస్పీ వెల్లడించారు.

మన్నేవార్లకు కోలవార్ సర్టిఫికెట్లు ఇవ్వమనడం సరికాదు

ఉట్నూర్, మార్చి 28: మంచిర్యాల జిల్లా ప్రాంతంలో మన్నేవార్లకు కోలవార్ సర్టిఫికెట్లు ఇవ్వమనడం సరికాదని ఆదివాసీ కోలాం సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు టేకం వసంత్ రావ్, ఉట్నూర్ మండలాధ్యక్షుడు బాపురావ్ అన్నారు. శుక్రవారం ఉట్నూర్‌లో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శాసనసభ సమావేశాలలో ఎమ్మెల్యే హరీశ్‌బాబు ఆదివాసీ కోలం గిరిజనులపై ఎలాంటి అవగాహన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. మన్నేవార్లకు కోలవార్ సర్టిఫికెట్లు ఏలా ఇస్తారని ప్రశ్నించారు. ఇలాంటి వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలన్నారు. సమావేశంలో టేకం మాధవ్‌రావ్, లక్ష్మణ్, ఆత్రం బాపురావ్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

ఉట్నూర్: నిరసన తెలుపుతున్న ముస్లింలు

ఉట్నూర్/ఇంద్రవెల్లి/భైంసా/ఖానాపూర్ టౌన్, మార్చి 28: కేంద్రప్రభుత్వం ఆమోదం కోసం సిద్ధం చేస్తున్న వక్ఫ్‌బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్, ఇంద్రవెల్లి, నిర్మల్ జిల్లా భైంసా, ఖానాపూర్‌లో ముస్లింలు శాంతియుత నిరసన తెలిపారు. జమాతే ఉల్మాయే హింద్ పిలుపుమేరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. పవిత్రరంజాన్ మాసం చివరి శుక్రవారం నల్లటి రిబ్బన్‌లు ధరించి శాంతియుత పద్ధతులతో నిరసన తెలిపారు. కార్యక్రమాల్లో ఇంద్రవెల్లి మండలంలోని ముస్లిం పెద్దలు ఎండీ మసూద్, ఎంఏ అమ్జద్, షేక్ సుఫియాన్. ఖానాపూర్‌లో మదీన మసీద్ ఇమామ్ ముఫ్తి అత్తార్, సయ్యద్ పహీం, షబీర్‌పాషా, సలీం ఖాన్, చాంద్‌పాషా, షాకీర్ ఉల్ ఖురాన్, సయ్యద్ ఆయాబ్, భైంసా, ఉట్నూర్‌లో ముస్లింలు పాల్గొన్నారు.

భైంసా: నల్లబ్యాడ్జిలతో నిరసన తెలుపుతున్న ముస్లింలు

అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

నిర్మల్ అర్బన్, మార్చి 28 : నిర్మల్‌లోని ప్రసూతి దవాఖాన వద్ద మోసిన్ అనే వ్యక్తి మహిళ చేతిలో ఉన్న బ్యాగును దొంగలించి పారిపోయాడు. వెంటనే మహిళ కేకలు వేయడంతో అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని అతడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

చంపుతానని బెదిరించిన వ్యక్తి రిమాండ్

ఇచ్చోడ, మార్చి 28: డబ్బులు ఇవ్వకపోతే చంపుతానని బెదిరించిన వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఇచ్చోడ సీఐ భీమేశ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. బజార్‌హత్నూర్ మండలం గిర్నూర్ గ్రామానికి చెందిన గొల్లెన రాజేందర్‌కు అదే గ్రామానికి చెందిన మేకల దేవేందర్‌తో చేను విషయంలో గొడవ జరిగింది. ఈ విషయాన్ని మనసులో పెట్టుకొని ఇచ్చోడ గ్రామానికి చెందిన షేక్ సోహెల్‌కు రాజేందర్‌ను చంపమని సుపారి(డబ్బులు) దేవేందర్ రూ.3 లక్షలు ఇస్తానని ఒప్పందం చేసుకున్నారు. మార్చి 16వ తేదీన షేక్ సోహెల్ సెల్ బై మొబైల్ పాయింట్(ఇచ్చోడ)కు వెళ్లి రాజేందర్‌తో నిన్ను మేకల దేవేందర్ చంపమన్నాడని, నాకు సుపారీ ఇచ్చాడని తెలిపాడు. నువ్వు నాకు డబ్బులు ఇస్తే నేను నిన్ను వదిలేస్తాను లేదా చంపేస్తానని బెదిరించాడు. భయపడ్డ రాజేందర్ రూ.2వేలు ఫోన్ పే ద్వారా సోహెల్‌కు డబ్బులు పంపాడు. ఇంకా రూ.10 వేలు కావాలని షేక్ సోహెల్ పలు మార్లు రాజేందర్‌కు ఫోన్ చేసి బెదిరించగా రాజేందర్ ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు షేక్ సోహెల్‌ను గాలించి పట్టుకొని ఎస్ఐ తిరుపతి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

హోటళ్లు, దాబాల్లో తనిఖీలు

భైంసా, మార్చి 28 : నిర్మల్ ఎస్పీ జానకీ షర్మిల ఆదేశాల మేరకు శుక్రవారం హోటళ్లు, దాబాలలో ఏఎస్పీ అవినాశ్ కుమార్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారుల పరిసరాలలో ఉన్న వీటి వల్ల రాత్రి సమయంలో మద్యం సేవించి వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారని, ఇందులో భాగంగానే తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఆయన వెంట పట్టణ సీఐ గోపీనాథ్ ఉన్నారు.

మొక్కల రక్షణపై దృష్టి సారించాలి

దిలావర్‌పూర్, మార్చి 28: నర్సరీల్లో పెరుగుతున్న మొక్కల రక్షణపై దృష్టి సారించాలని ఎంపీడీవో అరుణరాణి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలంలోని కాల్వ, కాల్వ తండా, న్యూలోలం గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఆమె పరిశీలించారు. ఆమె వెంట ఎంపీవో గోవర్ధన్, కార్యదర్శి కిరణ్‌కుమార్ ఉన్నారు.

గంజాయి విక్రయదారుల అరెస్టు

ఎదులాపురం, మార్చి 28: ఆదిలాబాద్‌లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావు తెలిపారు. సరస్వతి నగర్‌కు చెందిన ఏడ్రాల రాకేశ్ , భుక్తాపూర్‌కు చెందిన చంద్రబోది మస్కే పట్టణంలోని బస్టాండ్ వెనకాల విక్రయించడానికి తీసుకొచ్చిన 20 గ్రాములు గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మావల పోలీస్ స్టేషన్ పరిధిలో తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో నీలా నగర్‌కు చెందిన భయ్యా సాహెబ్‌ను డ్రగ్ టెస్టింగ్ కిట్ ద్వారా పరీక్ష చేయగా గంజాయి తాగి ఉండడంతోపాటు, అతని వద్ద నాలుగు గ్రాముల గంజాయి ప్యాకెట్ ఉంది. ఎవరి వద్ద కొనుగోలు చేసినట్లు విచారించగా పిట్టల వాడకు చెందిన యడీ(వృద్ధురాలు) వద్ద కొనుగోలు చేసినట్లు విచారణ తేలిందన్నారు. అతని రిమాండ్ చేసినట్లు మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ తెలిపారు.

వృద్ధురాలికి కోతలు లేకుండానే కిడ్నీ స్టోన్ శస్త్ర చికిత్స

ఎదులాపురం, మార్చి 28: ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలానికి చెందిన అంకట్ పింటూ బాయి (90) వృద్ధురాలు కిడ్నీ స్టోన్‌తో బాధపడుతుంది. ఇటీవల రిమ్స్ సూపర్ స్పెషాలిటీ దవాఖానలో చేరింది. వివిధ పరీక్షలు చేసిన వైద్యులు యూరాలజీ విభాగంలో భర్తీ చేశారు. ప్రత్యేక వైద్య బృందం డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో అనస్తీషియా వైద్యురాలు హిమని శరీరంపైన ఎలాంటి కోతలు లేకుండానే అట్టి కిడ్నీ స్టోన్‌ని అత్యాధునిక లేసర్ టెక్నాలజీ (ఆర్ఐఆర్ఎస్ సర్జరీ)ని ఉపయోగించి ప్రత్యేక పద్ధతి ద్వారా రాళ్లను తొలగించారు.

వేద పాఠశాల ఘటనలో అంతు చిక్కని మిస్టరీ

-వారం రోజులైనా ఘటనపై నో క్లారిటీ

-ఇంకా కోమాలోనే గాయపడిన విద్యార్థి

బాసర, మార్చి 28 : నిర్మల్ జిల్లా బాసరలోని వేద పాఠశాలలో ఈ నెల 20న రాత్రి తుఫ్రాన్‌కు చెందిన లోహిత్ అనే బాలుడు తీవ్రగాయాలతో అనుమానాస్పదంగా 21వ తేదీ ఉదయం మరుగుదొడ్ల వద్ద లోహిత్ తీవ్ర గాయాలతో కనిపించాడు. భైంసాలోని ఓ ప్రైవేట్ దవాఖానకు వేద పాఠశాల నిర్వాహకులు తరలించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు తమ కుమారుడు లోహిత్ తమ కుమారుడు వేదాలు బాగా నేర్చుకుంటున్నాడని, అన్ని విషయాల్లో చురుకుగా ఉంటున్నాడని ఎవరో కావాలనే దాడి చేసి హత్యాయత్నం చేశారని, బాసర పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వారం రోజులైనా ఈ ఘటన అంతుచిక్కని మిస్టరీగానే మిగిలింది. భైంసా ఏఎస్పీ అవినాశ్‌కుమార్, ఎస్పీ జానకీ షర్మిల వేద పాఠశాలలో అనువణువు క్షుణ్ణంగా పరిశీలించి విచారణ చేశారు. ఈ ఘటన జరిగినప్పుడు సీసీ కెమెరాలు పని చేయక పోవడంపై అనుమానాలకు తావిస్తుంది. పోలీసులు మాత్రం దీనిపై చాలా సీరియస్‌గా తీసుకొని విచారణ చేస్తున్నప్పటికీ ఈ ఘటనపై అంతు చిక్కడం లేదు. సదరు విద్యార్థి భైంసా దవాఖాన నుంచి నాలుగు రోజుల క్రితం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. లోహిత్ కోమా నుంచి బయటకు వచ్చి అసలు విషయం తెలిపేదాకా ఈ మిస్టరీ వీడేలా లేదు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విచారణ వేగవంతం చేసి నిందితులను త్వరగా పట్టుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ ఘటనపై బాసర ఎస్ఐ గణేశ్‌కు వివరణ కోరగా అన్ని కోణాల్లో విచారణ జరుపుతున్నామని, నిందితులు ఎవరైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రేషన్ దుకాణాలు తనిఖీ

లక్ష్మణచాంద, మార్చి 28: నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండలంలోని పలు రేషన్ దుకాణాలను శుక్రవారం నాయబ్ తహసీల్దార్ అబ్దుల్ అజీర్ తనిఖీ చేశారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా ప్రభుత్వం సన్నబియ్యం అందించనున్న నేపథ్యంలో కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు రేషన్ దుకాణాలను పరిశీలించినట్లు తెలిపారు. ఆయా దుకాణాల్లో ఉన్న దొడ్డు బియ్యం నిల్వలను పరిశీలించారు. బియ్యం స్టాకు రిజిష్టర్లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్ఐ నరేందర్ రెడ్డి ఉన్నారు.

ధాన్యం కొనుగోలు పకడ్బందీగా నిర్వహించాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 28 : యాసంగికి సంబంధించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నారు. శుక్రవారం నిర్మల్ కలెక్టర్ సమావేశమందిరంలో ఆయన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. కొనుగోలు ప్రక్రియ చేపట్టే సిబ్బంది మొత్తం వరి కొనుగోలు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

ప్రభుత్వ నిబంధనలు పాటించని రైస్‌మిల్లులపై కఠిన చర్యలు

ప్రభుత్వ నిబంధనలు పాటించని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ అన్నారు. ప్రభుత్వానికి సమయానికి ధాన్యం అందివ్వని రైస్‌మిల్లర్లు, అధికారుల తనిఖీల్లో ధాన్యం నిల్వలో తేడాలున్న 9 రైస్‌మిల్లులపై జప్తు చేసి చట్ట ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. రూ.38 కోట్ల సీఎంఆర్ ధాన్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 20 ఎకరాల రైస్‌మిల్లర్ల యజమానుల భూములు బ్లాక్ చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఆర్డీవో రత్నకళ్యాణి, డీఎస్వో కిరణ్‌కుమార్, డీఎం వేణుగోపాల్, డీసీవో పాపయ్య, ఇన్‌చార్జి డీఆర్డీవో శ్రీనివాస్, పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అవార్డు సాధించిన అధికారులకు సన్మానం

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 28 : స్త్రీనిధి రుణ బకాయిల వసూలులో నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తిచేసి రాష్ట్ర స్థాయిలోనే రెండోస్థానంలో నిలిచి ఇటీవల మంత్రి సీతక్క చేతులమీదుగా అవార్డు తీసుకున్న అధికారులు, సిబ్బందిని శుక్రవారం నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సన్మానించారు. లోకేశ్వరం మండల ప్రగతి మహిళా సమాఖ్య బృందానికి, అధికారులకు కలెక్టర్ శాలువా కప్పి సన్మానించి ప్రశంసించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్డీవో శ్రీనివాస్, మెప్మా పీడీ సుభాష్, మండల సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎలాంటి పొరపాట్లు లేకుండా పరీక్షలు నిర్వహించాలి

నిర్మల్ అర్బన్, మార్చి 28 : నిర్మల్ జిల్లాలో 47 పరీక్షా కేంద్రాల్లో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో రామారావు అన్నారు. శుక్రవారం డీఈవో కార్యాలయం నుంచి జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లతో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిపార్ట్‌మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. ఇన్విజిలేటర్లు బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిశీలకులు శ్రీనివాస్, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

కుష్ఠు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 28 : కుష్ఠు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్మల్ జిల్లా వైద్యాధికారి రాజేందర్ అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం లెప్రసీ, ఫైలేరి పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ జిల్లాలో కుష్ఠు, బోధ వ్యాధిని అరికట్టడానికి మిడ్‌లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అందరూ కూడా అంకితభావంతో పని చేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం మ్యాన్‌కైండ్ సంస్థ సహకారంతో లెప్రా ఇండియా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీవో శ్రీనివాస్, జిల్లా విస్తరణ మీడియా అధికారి బారె రవీందర్, లెప్రా ఇండియా సొసైటీ ఫిజియోథెరపిస్ట్ కిషన్‌రావ్, డిప్యూటీ పీఎంవో గంగన్న, రాజేశ్వర్, పీహెచ్‌ఎన్ విమల, ఆరోగ్యపర్యవేక్షకులు భోజారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ పాల్గొన్నారు.

హీరాసుక జెండాను దహనం చేసిన దుండగులను శిక్షించాలి

ఇంద్రవెల్లి, మార్చి 28: ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన గోండిధర్మ గురువు హీరాసుక జెండాను గురువారం రాత్రి దహనం చేసిన దుండగులను పోలీసులు గుర్తించి అదుపులో తీసుకొని కఠినంగా శిక్షించాలని ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ రాష్ట్ర అధ్యక్షుడు దుర్వ నగేశ్, జిల్లా అధ్యక్షుడు ఉయిక సుదర్శన్, ప్రధానకార్యదర్శి పెందూర్ ఆంకుష్, మండలాధ్యక్షుడు భరత్ డిమాండ్ చేశారు. శుక్రవారం నాగోబా ఆలయ ఆవరణలోని హీరాసుక జెండాను గుర్తు తెలియని దుండగులు దహనం చేసిన విషయాన్ని తెలుసుకున్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ పెద్దలతో పాటు సంఘ నాయకులు తరలివచ్చి దహనం చేసిన జెండాను పరిశీలించారు. అనంతరం నాగోబా దర్బార్‌హాల్‌లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. హీరాసుక జెండాను దహనం చేసిన వ్యక్తులను పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాగోబా ఆలయ, మెస్రం వంశీయుల పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్‌పటేల్ సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్ఐ సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆదివాసీ పురోహిత్ ప్రధాన్ సమాజ్ నాయకుల మెస్రం శంకర్, మెస్రం శేషనారాయణ, తొడసం శాంతరాజ్, ఆర్కా ఖమ్ము, కనక సంతోష్, సోయం రాందాస్, పరశురామ్, వామన్, సాగర్, పృథ్వీరాజ్, మనోజ్‌కుమార్, నగేశ్ పాల్గొన్నారు.

పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు

నాగోబా ఆలయ ఆవరణలోని గోండి ధర్మగురు హీరాసుక జెండాను గుర్తు తెలియని దుండగులు దహనం చేసిన విషయాన్ని తెలుసుకున్న ఉట్నూర్ సీఐ మొగిలి, ఇంద్రవెల్లి ఎస్ఐ సునీల్ ఘటన స్థలానికి చేరుకున్నారు. తొలగించి దహనం చేసిన జెండాను పరిశీలించారు. అక్కడ భారీగా పోలీసుల బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నారు.

దుండగులపై చర్యలు తీసుకోవాలని వినతి

జైనథ్, మార్చి 28 : ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ గ్రామంలో నాగోబా దర్బార్ ప్రాంగణంలో హీరాసుక జెండాను గుర్తు తెలియని వ్యక్తులు దహనం వేశారని శుక్రవారం జిల్లా ఎస్పీని కలిసి వినతి పత్రం అందజేశారు. సంబంధిత దుండగులపై చర్యలు తీసుకోవాలని పర్ధన్ నాయకులు కోరారు. కార్యక్రమంలో పర్ధన్ ఉత్తమ్ సంఘటన రాష్ట్ర అధ్యక్షుడు దుర్వ నగేశ్, కూరెంగా యాదవ, సోయం రామదాసు, శంకర్, దిలీప్ పాల్గొన్నారు.

ఉగాది పంచాంగ పుస్తకాలు ఆవిష్కరణ

ఎదులాపురం, మార్చి 28 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని విశ్వవసునామ సంవత్సర పంచాంగ పుస్తకాలను ఆదిలాబాద్‌లోని గోపాల కృష్ణమఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయనున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఆదిలాబాద్‌లో కలెక్టర్ చాంబర్‌లో కలెక్టర్ రాజర్షి షా చేతుల మీదుగా పంచాంగం పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం ఎస్పీ అఖిల్‌మహాజన్‌ను కలిసి పంచాంగం పుస్తకాన్ని అందజేశారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, సభ్యులు బండారి వామన్, నర్సింహులు, రవీందర్, పడగంటి సూర్యకాంత్ పాల్గొన్నారు.

టీబీ రహిత జీపీలకు సర్టిఫికెట్లు

తాంసి(భీంపూర్), మార్చి 28: ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని గుబిడిపల్లి, కరన్‌వాడి, గోనా పంచాయతీలు టీబీ ముక్త్ పంచాయతీలుగా నిలిచాయి. గతంలో వైద్య సిబ్బంది 100 రోజులపాటు ఇంటింటా పరీక్షలు, సర్వే నిర్వహించారు. కాగా ఈ సర్టిఫికెట్లను శుక్రవారంల కలెక్టర్ రాజర్షి షా కార్యదర్శులు అభయ్‌కుమార్, వినోద్, కార్తీక్‌కు అందజేశారు.

ద్విచక్రవాహన దొంగ..

ఎదులాపురం, మార్చి 28 : ఆదిలాబాద్‌లోని బస్టాండ్ ఆవరణలో ఈ నెల 27న పార్కింగ్ చేసిన జక్కుల రవీందర్‌కు చెందిన ద్విచక్ర వాహనాన్ని దొంగలించారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్టాండ్ సమీపంలలో కేఆర్‌కే కాలనీకి చెందిన షేక్ నదీమ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ సీఐ సీహెచ్ కరుణాకర్ రావు తెలిపారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

గుడిహత్నూర్, మార్చి 28 : గుడిహత్నూర్‌లో మూడు నెలల క్రితం ఓ మైనర్ బాలికపై అత్యాచారం జరిగిన విషయం విధితమే. ఆ బాలిక కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సహాయం కింద శుక్రవారం రూ.3 లక్షల 75వేల చెక్కును తహసీల్దార్ కవితారెడ్డి అందజేశారు. గురువారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆ కుటుంబాన్ని పరామర్శించగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదని బాధిత కుటుంబం ఆయన దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్‌తో మాట్లాడి వైద్య ఖర్చులకై ప్రత్యేక నిధులు మంజూరు చేయించాడు.

కరువు మండలంగా ప్రకటించాలి

బజార్‌హత్నూర్, మార్చి 28: భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో చేతికి వచ్చిన జొన్న, మొక్కజొన్న పంటలు ఎండిపోవడంతో తీవ్ర నష్టాన్ని చూడాల్సి వచ్చిందని బీఆర్‌ఎస్ మండల యువజన సంఘం అధ్యక్షుడు దుబ్బుల చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్‌లోని తహసీల్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ హరిలాల్, మండల వ్యవసాయధికారి మహ్మద్ సౌద్‌కు కరువు మండలంగా ప్రకటించాలని వినతిపత్రం అందజేశారు. ఇక్కడ నాయకులు జానార్దన్, ప్రభాకర్, సుకుమార్, రైతులు తోకల విఠల్, బాల ధర్మన్న, సాయి, గుర్ల శ్రీనివాస్ ఉన్నారు.

వడదెబ్బతో రైతు కూలీ మృతి

భైంసా, మార్చి, 28 : భైంసాలోని కిసాన్ గల్లీకి చెందిన కత్తిగామొళ్ల శంకర్ (52) రైతు కూలీ శుక్రవారం సాయంత్రం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఓ రైతు వద్ద మొక్కజొన్న పంటకు నీళ్లు పెట్టేందుకు నాలుగైదు రోజుల నుంచి కూలీ పనులకు వెళ్తున్నాడు. శుక్రవారం కూడా పంటకు నీరు అందిస్తుండగా చేనులో అస్వస్థతకు గురయ్యాడు. చుట్టూ పక్కల రైతులు గమనించి కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అప్పటికే మృతి చెంది ఉన్నాడు. మృతుడికి భార్య, నలుగురు కూతుర్లు ఉన్నారు.

బాసర సరస్వతీ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

బాసర, మార్చి 28 : బాసర సరస్వతీ అమ్మవారికి భక్తులు సమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కింపు నిర్వహించారు. 43 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల్లో నగదు రూ. 53,36,176, మిశ్రమ బంగారం 73 గ్రాములు, మిశ్రమ వెండి 2కిలోల 100 గ్రాములు, విదేశీ కరెన్సీ 21నోట్లు సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు.